అల్లూరి సీతారామరాజు
విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం
మంగళవారం 9, ఏప్రిల్ 2024

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఆర్.వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.సౌమ్య అన్నారు. ఆమె ఆదేశాల మేరకు సోమవారం ఆరోగ్య శాఖ సిబ్బంది బాలింతలను వారి వారి గృహాల వద్ద కలసి బాలింతలకు తగు సూచనలు, సలహాలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవటం వలన శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందన్నారు. శిశువులకు చిన్నపాటి జ్వరాలు సంభవిస్తే ఆశా కార్యకర్త, ఏఎన్ఎం సలహాలు సూచనలతో దగ్గర్లో ఉన్న ఆసుపత్రులకు తరలివెళ్లి సకాలంలో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఇందులో భాగంగానే ఆరోగ్య శాఖ సిబ్బంది బాలింతల గృహాలను సందర్శించి అవగాహన కల్పిస్తున్నారన్నారు. శిశువులను బయటకు తీసుకెళ్లేటప్పుడు మెత్తని కాటన్ గుడ్డ, ఎండకు గొడుగు, నీళ్ళ సీసా తప్పనిసరిగా వెంటబెట్టుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హెల్త్ సెక్రటరీ ఏఎన్ఎం కే విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు కే రాజేశ్వరి, జి సంధ్య ఉన్నారు.

అడవులు అగ్నికి ఆహుతి కాకుండా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-జీకే విధి : ప్రతి ఒక్కరూ అడవులను సంరక్షించుకోవాలని, అగ్నికి ఆహుతి కాకుండా తగు రక్షణ చర్యలు చేపట్టాలని రింతాడ మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్ కోరారు. మానవాళి మనుగడకు భూగర్భజలాలు అందుబాటులో ఉండాలంటే అడవులను రక్షించుకోవాలన్నారు. జీవ జాతులన్నింటికి అడవులు, నీరే జీవనాధారం అని, ప్రకృతి అందాలకు పేరుగాంచిన ఆంధ్ర ఊటీ అరకు,పాడేరు ఏజెన్సీ ప్రాంతాల సహజ సిద్ధ వనరులను సంరక్షించుకోవాలన్నారు. అడవులకు ప్రతిరూపం మన్య ఆదివాసి ప్రాంతం అయిన పాడేరు ఏజెన్సీ ఆప్రాంతంలో ఉన్న అడవులకు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో ఎండాకాలంలో అడవులు అగ్నికి నిలువునా దహించుకుపోతున్నాయన్నారు. అడవుల్లో రైతులు సాగు చేసుకుంటున్నా కాఫీ తోటలు, మిరియాల తోటలు, జీడి మామిడి తోటలులి కాలిపోవడంతో వాటిపై ఆధారపడిన రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. అడవులను సంరక్షించుకునేలా గ్రామీణ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు ప్రజలకు అడవులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో, ఎండాకాలంలో అడవులు కాలిపోతున్నా సంబంధించిన అధికారులు నివారణ చర్యలు తీసుకోకపోవడం దీనికి కారణమని అన్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ అడవికి నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల చెరుకువల్లి చీపురు వలస గ్రామాలలో సోమవారం ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు సార్వత్రిక ఎన్నికల దృశ్య ప్రజలలో భయాందోళన పోగొట్టేందుకు ప్రతి గ్రామములో పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారని ఎస్ఐ నారాయణరావు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్పిఎఫ్ జవాన్లతోపాటు పాచిపెంట పోలీసులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 20 వరకు 'ఏకలవ్య' ప్రవేశాలకు గడువు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఆనసభద్ర గ్రామ సమీపంలో ఏకలవ్య పాఠశాలలో, 6వ తరగతి విద్యార్థులు ప్రవేశానికి గత నెల 31 తేదీతో గడువు అని తెలిపారు. పూర్తిగా విద్యార్థులు సౌకర్యార్థం కోసం ఈనెల ఏప్రిల్ 20వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం గడువు పెంచినట్లు ఏకలవ్య ప్రిన్సిపల్ ఎర్రునాయుడు తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పోలింగ్ విజయవంతం చేసే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను విజయవంతం చేసే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులపైనే ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. స్థానిక ఎపి గురుకుల కళాశాలలో అరకు నియోజక వర్గం హుకుంపేట మండలం, పాడేరు నియోజక వర్గం పాడేరు మండలం ప్రెసైడింగ్ అధికారులకు సోమవారం నిర్వహించిన మొదటి విడత ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పది తరగతి గదులలో పాడేరు మండలానికి చెందిన 190 మంది హుకుంపేట మండలం 233 మంది ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. శిక్షణా తరగతి గదులను సందర్శించి ప్రెసెంగింగ్ అధికారులతో మాట్లాడుతూ నమ్మకంతో విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. శిక్షణలో అందిస్తున్న ఈఎంలు, వివిపాట్, కంట్రోల్ యూనిట్ నిర్వహణ, 17 ఎ రిజిష్టరు నిర్వహణపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని చెప్పారు.

పోలింగ్ ప్రక్రియలో విషయ పరిజ్ఞానం ముఖ్యం: పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్ ముందుగా అసెంబ్లీ స్థాయి మాష్టర్ ట్రైనర్లతో (ఎ.ఎల్. ఎం.టీలు) సమావేశం నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించడానికి సంపూర్ణ విషయ పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన మొబైల్ యాప్లపై తగిన విధంగా శిక్షణ అందించి అవగాహన పెంచాలని తెలియజేసారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. అన్నివిభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మన్యంలో భానుడి భగభగ...

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మన్యవాసులు

విశాలాంధ్ర-చింతపల్లి : వేసవికాలం ప్రారంభంలోనే భానుడు భగభగ లాడుతున్నాడు. ఆ ప్రభావంతో మన్యంలో సూర్య భగవానుడి ప్రకోపానికి ఈ ఏడాది మన్యవాసులు విలవిల లాడుతున్నారు. మునుపెన్నడు లేని విధంగా ఈ ఏడాది మన్యంలో వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలకు పైగా నమోదు అవుతుండడంతోపాటు, వడగాల్పులు వీస్తున్నాయి. నిత్యం శీతల వాతావరణానికి పేరెన్నిక గన్న ఆంధ్ర కశ్మీర్ లంబసింగి, తాజంగి ప్రాంతాలలోనూ రహదారి విస్తరణ పేరిట వృక్ష సంపదను తొలగించడంతో వేసవి ప్రారంభానికి ముందు నుంచే మన్యప్రాంతాన్ని ఎండ వేడిమి ఆవరించింది. అది కాస్త వేసవికాలం ప్రారంభమయ్యే నాటికే మూడు పదుల మార్కు దాటి ప్రజలకు ముచ్చెమటలు (ఉక్క పోత) పోస్తుంది. మన్య ప్రాంత ప్రజలు మైదాన ప్రాంతాలకు ప్రయాణం చేసేందుకు సంసాయించే పరిస్థితులు నెల కొన్నాయి. తప్పనిసరి పరిస్థితులలోనే మన్యవాసులు ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు పెట్టుకునే పరిస్థితి నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మన్యంలోనూ ఉక్క పోతతో కూడిన చెమటలు పడుతున్నాయి. నిరంతరం త్రాగునీరు, మజ్జిగ, గ్లూకోజ్, నిమ్మరసం, కొబ్బరినీరు తదితర పానీయాలు త్రాగుతూ ప్రయాణాలు చేస్తున్నారు. మండుటెండల్లో సూర్యుడు తీవ్ర రూపంలో వడ గాల్పులతో విరుచుకుపడుతుండడంతో పానీయాల దుకాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి. మన్యంలో ఏప్రిల్, మే మాసాలలో మాత్రమే అంతంత మాత్రంగా ఉండే ఎండలు ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల నుండే భీకర రూపం దాల్చడంతో మన్యవాసులు విలవిలలాడుతున్నారు. దీనికి తోడు శనివారం చింతపల్లి, జికే వీధి మండలాలలో జంగిల్ క్లియరెన్స్ పేరిట ఉదయం 9 నుండి సాయంత్రం ఐదారు గంటల వరకు విద్యుత్ కోత విధించడంతో నీటి మోటార్లు, ఫ్యాన్లు వేసుకునే అవకాశం లేక మన్యవాసులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ ఎండలు మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశాలు లేకపోలేదని, ఈ దశలో నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేసి ప్రజలకు వేసవితాపం తగలకుండా ఉండేలా చర్యలు తీసుకోవలసిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉంది.

అంబులెన్స్ లేక వైస్ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-జీకే వీధి: మండలంలోని మొండిగడ్డ పంచాయతీ అదే గ్రామానికి చెందిన గబులంగి సత్యనారాయణ(వైస్ సర్పంచ్) హఠాత్తుగా గుండెపోటురావడంతో కుప్పకూలిపోయారు. సమీపంలో ఉన్న స్థానిక జెర్రెల పీహెచ్సి అంబులెన్స్ కొరకు ఫోన్ చేయగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో ఉన్న ఆటో తీసుకోని పేషెంట్ ని ఆసుపత్రికి తరలించడం జరిగిందినీ కుటుంబం సభ్యులు తెలిపారు. జరెల ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ ఒకరే ఉన్నారని, ఇతర సిబ్బంది ఎవరూ లేరన్నారు. ఎమర్జెన్సీ సర్వీస్ అయినటువంటి వైద్య శాఖలో సిబ్బంది సమయానికి అందుబాటులో లేకపోవడం, అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడం వలన అత్యవసర చికిత్స అందించలేకపోవడమే వల్లనే ఆయన మృతి చెందారని కుటుంబసభ్యులు ఆరోపించారు. సమయానికి హాస్పిటల్లో అంబులెన్స్ గనక ఉండి ఉన్నట్లయితే గబులంగి సత్యనారాయణ బ్రతికే అవకాశాలు ఉండేవని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు డిఎంహెచ్వో జిల్లా అధికారులు స్పందించి జర్రెల ఆసుపత్రిలో రాత్రి సమయంలో తగినంత సిబ్బందిని అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మొండిగడ్డ జర్రెల పంచాయతీల పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర-హుకుంపేట : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు డా.గుమ్మా తనుజారాణి, రేగం మత్యలింగంలను భారి మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంత కష్టపడాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. సోమవారం మండల కేంద్రాంలోని స్థానిక పార్టీ కార్యలయంలో నాయకులతో కార్యకర్తలతో ఆయన శమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఐదేళ్లలో గిరిజనులకు ప్రభుత్వం ఎంతగానో మేలు చేసింద న్నారు. ప్రభుత్వం చెసిన మేలును ఏ ఒక్కరు మరిచిపోరని ప్రభుత్వం అందించిన పథకాలపై పార్టీ నాయ కులు మరోసారి ప్రజలకు గుర్తు చేయాలని ఆయన అన్నారు. ప్రతీ పంచాయితీలలో ఆ పరిది లో ఉన్న నాయకులు ప్రజలకు అందుబాటు లో ఉంటు ఎమెల్యే, ఎంపి అభ్యర్థు లను గెలిపించి జగనన్నకు గిఫ్ట్ అందించేందుకు అందరు సిద్ధం కావలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యాక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీయస్ మండల ఇంచార్జీ కిల్లో రామకృష్ణా,పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు పాంగి సింహాచలం, సూకురు సర్పంచ్ ధనసని సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

వైస్ ఎంపీపీ, స్థానిక గ్రామస్తులు డిమాండ్

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోని, చీకుమద్దుల-గుమ్మడిగుంట, దల్లా పల్లి వరకు మంజూరైన తారు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, స్థానిక గ్రామస్తులతో కలిసి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గ్రామస్తులతో కలిసి రోడ్డు పైన నిలబడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ చీకుమద్దుల నుండి గుమ్మడి గుంట మీదుగా దల్లా పల్లి వరకు మంజూరైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మంజూరై న తారు రోడ్డు పనుల, లో భాగంగా మెటల్ రోలింగ్ చేసి, పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, సత్వర మే తారు రోడ్డు పనులు ప్రారంభం చేయాలన్నారు. ఎంతో శ్రమకోర్చి తారు రోడ్డు కోసం దల్లా పల్లి గ్రామం లో భూ సేకరణ చేసి ఏ ఇబ్బందులు లేకుండా అక్కడి ప్రజల తో ఒప్పించి మని,వారు భూములు స్వచ్ఛందంగా రోడ్డుకు ఇచ్చారన్నారు.ఈ నేపథ్యంలో రోడ్డు పనులు అర్ధాంత రంగా ఆగిపోవడం బాధాకరం అన్నారు. ఈ రోడ్డు ఏర్పాటు తో పాడేరు, హుకుంపేట, అనంతగిరి మండలాల్లోని 15 పంచాయితీ ల ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జన్ని అప్పలస్వామి, చిరంజీవి, వంతాల బాలకృష్ణ, కొర్ర నాగేశ్వరరావు, సంతోష్, రాజారావు, సింహాచలం, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమితో రాష్ట్రానికి ముప్పు

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-బెలగాం : ఎన్డీయే కూటమితో రాష్ట్రానికి ముప్పు ఉందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. సోమవారం పార్వతీపురం బెలగాం రైతు బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సంఘ భవనంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి పోటీ చేస్తున్న అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను గెలిపించడం ద్వారా దేశ సహజ సంపదను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను, లౌకికవాదం, సోషలిజం, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలపై దాడి చేస్తున్న బిజెపి మతోన్మాద విధానాల నుంచి ఈ దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మేధావుల పైన, అభ్యుదయవాదులు, దళితులు, మైనార్టీలు, మహిళలపైన దాడులు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు. నిరుద్యోగం తారస్థాయికి చేరిందని, నిత్యావసర వస్తువుల ధరలు దారుణంగా పెరిగాయన్నారు. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా 400 పార్లమెంటు స్థానాలు గెలిచి తీరాలని, రాజ్యాంగాన్ని తిరగరాయాలని బిజెపి భావిస్తోందని, ఇందుకోసం ప్రతిపక్షాలను భయపెట్టేందుకు ఈడి, సిబిఐ, ఇన్కమ్ టాక్స్ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎవరికి ఓటు వేసినా బిజెపికి ఓటు వేసినట్లేనని అన్నారు. బాబు, జగన్, పవన్ వేరువేరుగా ఉన్నప్పటికీ బిజెపికి కట్టు బానిసలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హెూదా, విభజన హామీలు కేంద్రం ఇవ్వకపోయినా వారికి మోకరిల్లడం తెలుగు ప్రజలను నిలువెల్లా మోసం చేయడమేనని మండిపడ్డారు. నానాటికీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, మరోసారి వైసిపిని గెలిపిస్తే రాష్ట్రం అప్పుల ఊబిలో మరింత కూరుకుపోతుందని హెచ్చరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తీర్పు చెప్పి మోడీ, జగన్ ప్రభుత్వాలను సాగనంపాలని ఇండియా కూటమి పార్వతీపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బత్తిన మోహనరావును గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్వతీపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తిన మోహనరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ హయాంలో రైతులకు అన్యాయం జరిగిందని, రాష్ట్రానికి ద్రోహంచేసిన బిజెపితో రాష్ట్ర ప్రాంతీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొత్తులు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, కూరంగి గోపినాయుడు, జి. సూరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో వైఫల్యాలకు కఠిన చర్యలు : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఎన్నికల విధుల్లో వైఫల్యాలకు కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలెక్టరు కార్యాలయంలో ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి సంసిద్ధత ఉండాలన్నారు. వచ్చే పది రోజులు కీలకమని, ప్రతి అంశంపై శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వచ్చే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రిటర్నింగ్ అధికారి స్థాయిలో చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలకు నియమించిన ప్రతి బృందం సూక్ష్మ పరిశీలన చేయాలని, నియమావళి ఉల్లంఘనకు పాల్పడుతున్న ఉద్యోగులను కూడా గుర్తించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు నలుగురు ఉద్యోగులను విధుల నుండి తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలలో భాగంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, హింస, ప్రలోభాలు వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. వీటిపై గట్టి నిఘా ఉండాలని, ఎటువంటి ఉల్లంఘనలు ఉన్నా కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సైతం ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని, సీజర్‌లు ఎక్కువ ఉండాలని ఆయన ఆదేశించారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని బృందాలకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వాహనాలకు ఎన్నికల కమీషన్ విధుల స్టిక్కర్లు అతికించాలని ఆయన చెప్పారు. ఇవిఎంల రెండమైజేశన్‌లో భాగంగా ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, సెల్ ఫోన్లు తదితర సామగ్రి లోనికి తీసుకురాకూడదని ఆయన స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వేసే కేంద్రం చుట్టు ప్రక్కల రాజకీయ కార్యకలాపాలు ఉండరాదని, వాటిపై దృష్టి సారించాలని సూచించారు.

12, 13, 15 తేదీల్లో శిక్షణ... ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 12, 13, 15 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకటరమణ తమ నియోజక వర్గాలలో చేపట్టిన పనులను వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, ఇన్‌ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్‌వి సూర్యనారాయణ, పార్లమెంటు నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి కె రామచంద్రరావు, నోడల్ అధికారులు-జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జునరెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి వి ఎస్ సుధాకర్, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపే లక్ష్యం

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో గత కొన్నాళ్లుగా తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరు తెలిసిందే. ఈ నేపథ్యంలో అధిష్టానం ఆదేశాలతో మజీ మంత్రి బొబ్బిలి సుజయకృష్ణ రంగారావు, ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ దామచర్ల సత్య, అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కిలారి శ్రావణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవులు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పెంట తిరుపతిరావు గెలుపు కోసమే కృషి చేస్తాను. నా టార్గెట్ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం భారీ మెజారిటీ పోరాడుతానని హామీ ఇచ్చారు. చర్చలు జరిగాయి. సాలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థికి పూర్తి స్థాయి సహకారం అందించాలని చెప్పడం జరిగింది. మక్కువ మండలలో తెలుగుదేశం పార్టీలో ఉన్న పలు సమస్యలు కూడా పరిష్కారం హామీ ఇచ్చారు. బుధవారం నుంచి పోలేట్ బ్యూరో సాలూరు నియోజకవర్గం గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో ఆమె గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఆర్పీ బంజ్‌దేవ్, నియోజకవర్గంలో వివిధ మండలాలు అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అమలుకాని హామీలు నమ్మి మోసపోవద్దు

ఉప ముఖ్యమంత్రి పీడికి రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట : కూటమి అమలకని హామీలను ఇచ్చి ప్రజలను తప్పుతోవ పట్టిస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర అన్నారు.మండల కేంద్రమైన పాచిపెంట లో గల మద్దు వీధి కూరాకుల వీధి సాలాపు వీధి తదితరు వీధులలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చింతపండు తీస్తున్న మహిళల వద్దకు వెళ్లి కరపత్రాలను అందించారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మహిళలకు వివరించారు. ప్రతి ఇంటికి మంచి జరిగి ఉంటే ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి కావాలంటే ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని ఆయన మహిళలను కోరారు. నన్ను ఆదరించి మూడుసార్లు తనకు అభిమానంతో ఓటేసి ఎమ్మెల్యేగా మంత్రిగా గెలిపించారని మరొక అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి చంద్రబాబు చెప్పిన మాయమాటలను నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. ప్రతి గడపకు తిరిగి మరొక్క అవకాశం తనకు ఇస్తే మరింత అభివృద్ధి పరిచే రాజన్న దొర ఏమిటో చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి డోల బాబ్జి మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయలు గౌరీశ్వరరావు వైస్ ఎంపీపీ ప్రతినిధి మీసాల ఆదినారాయణ నాయకులు దండి ఈశ్వరరావు మజ్జి వెంకట్ రమణ లండ ఉమామహేశ్వరరావు బూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం వాహన తనిఖీల్లో ఎఫ్ఎస్ టీమ్‌లు, పోలీసులు

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు సంబంధించి నిరంతరం వాహనాలను మండల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు(ఎఫ్ఎస్‌టి బృందాలు), పోలీస్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలను చేస్తున్నారు.చిన్నారావు ఆద్వర్యంలో 12గంటల పాటు, మురళీ ఆద్వర్యంలో 12గంటలపాటు రెండు టీములు మండల కేంద్రములో ఉంటూ ముమ్మరంగా తనిఖీలను చేస్తున్నారు.సి విజిల్ పిర్యాదులు కూడా పరిష్కారం చేస్తున్నారు.ఎస్ఐ రాజేష్ ఆద్వర్యంలో పోలీస్ సిబ్బంది కూడా వాహనాల తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు.ఇదిలా వుండగా జిల్లా ఎన్నికల అధికారి అదేశాలు మేరకు పార్వతీపురం ఆర్ ఓ అదేశాలు సూచనలు మేరకు ఖచ్చితంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. 24గంటల పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిశీలన చేస్తూ వాహనాలు తనిఖీలు, ఎన్నికల ప్రచారాన్ని టీములు దగ్గరుండి రికార్డింగ్ చేయడం తదితర కార్యక్రమాలని మండల స్థాయిలో ఎంపిడిఓ ఈశ్వరరావు అధ్యక్షతన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టును తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్‌లు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రతీరోజు పార్వతీపురం రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ హేమలత ఇస్తున్న అదేశాలు, సూచనలు సలహాలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



విశాలాంధ్ర - గరుగుబిల్లి : మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమయిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వై.అమ్మనరావు తెలిపారు. ఈమేరకు మృతుని వయస్సు 50 సంవత్సరముల నుండి 55 సంవత్సరముల మధ్య వయస్సు ఉంటుందని పేర్కొన్నారు. గుర్తు తెలియని మృతునికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన యెడల 91 21109469, లేదా 950568 1057 ,మొబైల్ నెంబర్లకు సమాచా రమును తెలియజేయాలని ఎస్ ఐ అమ్మనరావు కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామన్నారు.

రాజీనామా పత్రాలను అందజేసిన 57మంది వాలంటీర్లు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని కురుపాం 1, కురుపాం 2 గ్రామ సచివాలయం లలో పనిచేస్తున్న 57మంది తమ రాజీనామా పత్రాలను ఈట చంద్ర శేఖర్ కు అందజేశారు.ఎలక్షన్ కమీషన్ వాలంటీర్లు సేవలను నిలిపి వేయాలని ఆదేశించిన నేపథ్యంలో వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వాహన తనిఖీలలో 31 మద్యం బాటిల్ సీజ్

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన పి కోణవలస చెక్‌పోస్ట్ వద్ద సోమవారం వాహన తనిఖీల్లో భాగంగా 31 మద్యం బాటిల్ల సీజ్ చేసినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు మండలంలో గల పాంచాలి గ్రామానికి చెందిన వసుమర్తి కోటేశ్వరరావు అను వ్యక్తి వద్ద నుండి 31 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు . ఆయన వెంట ఏ ఎస్ ఐ ముసలియ్యా ఉన్నారు.



కిషోర్ దేవ్‌ను కలిసిన కోలక...

విశాలాంధ్ర-కురుపాం : కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ ను మాజీ ఎమ్మెల్యే కోలక.లక్ష్మణమూర్తి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు.కురుపాం నియోజకవర్గంలో ముఖ్యనేతలుగా పనిచేసిన వీరిద్దరూ ఇప్పుడు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘ కాలం పనిచేసిన కిషోర్ దేవ్ కు అంతరంగం గా వామపక్ష భావజాలంతో ఉండటం జాతీయ స్థాయిలో ఉన్న వామపక్ష ముఖ్యనేతలుకు అత్యంత సన్నిహితుడు కూడా కోరిక లక్ష్మణ్ మూర్తి సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా పనిచేసారు. ప్రస్థుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

రంపచోడవరంలో వైసిపీ హ్యాట్రిక్ సాధించేనా?

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం నియోజకవర్గంలో వైసిపీ గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో వరస విజయాలు సాధించింది. కాగా వచ్చే ఎన్నికల్లో గెలిచి హాట్రిక్ ఖాతా లో వేసుకోవాలని ఉవ్విలూగుతుంది.2014లో వైసిపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజేశ్వరి 8,172 ఓట్ల మెజారిటీ తో గెలిపొందారు. అనంతరం ఆమె టిడిపి లో చేరారు.2019లో వైసిపీ అభ్యర్థి ధనలక్ష్మి 39,106మెజారిటీ తో విజయం సాధించారు. తాజాగా వైసిపీ నుంచి మరొకసారి ధనలక్ష్మి బరిలో ఉన్నారు. ఈ ఎన్నికలు ఎవ్వరికి మెజారిటీ ఇస్తుందనే దానిపై ప్రజాభిప్రాయం ప్రజలు నాడీ భిన్నంగా ఉన్నట్టు కన్పిస్తుంది. ఈ ఇదేళ్ళల్లో సంక్షేమం తప్ప అభివృద్ధి జోలికెళ్ళని వైసిపీ నియోజకవర్గంలో పోలవరం నిర్వాసితులను నిండాముంచి వారి భవితవ్యంను ప్రశ్నర్ధకంగా మార్చి భాధితులుగా మిగిల్చిన వైసిపీపై నియోజకవర్గంలో దేవీపట్నం సహ విలీన నాలుగు మండలాలల్లో వైసిపీకి ప్రతికూల పవనాలు వీయటం ఆ పార్టీకి వ్యతిరేకత స్పష్టంగా కన్పిస్తుంది. టిడిపి పార్టీలో అభ్యర్థి ఎంపికలో పార్టీ నిర్ణయం వైసిపీకి కలిసొచ్చిన అంశంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాభిప్రాయానికి భిన్నంగా టిడిపి అభ్యర్థి ఎంపికతో ఈ ఎన్నికలు టిడిపికి గడ్డుకాలం కాగా వైసిపీ విజయం సునాయాసంగా మారే అవకాశాలు పుష్కళంగా ఉన్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి టికెట్ వంతలకు ఇస్తే పోటీ రసవత్తరంగా మరోలా ఉండునని శిరీషాకు ఇచ్చి వైసిపీ పరోక్ష విజయానికి టిడిపి అధిష్టానం మార్గం సుగమం చేసిందని ప్రజల్లో విమర్శలు విన్పిస్తున్నాయి. ఏదిఏమైనా నియోజకవర్గంలో వైసిపీ విజయం సునాయాసం అనే సంకేతాలు విన్పిస్తున్నాయి.

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు సన్నాహాలు

విశాలాంధ్ర-రంపచోడవరం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా సెక్టార్ అధికారులు రూట్ అధికారులు ఈవీఎంలు, వివి పాడ్లు పూర్తి స్థాయిలో అవగాహనతో ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ పి.రామకృష్ణ పేర్కొన్నారు, సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశంలో 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సెక్టార్ అధికారులతో, రూట్ అధికారులతో ఈవీఎంలు, వివి పేడ్ల అవగాహన శిక్షణ కార్యక్రమం రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు, ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ పి.రామకృష్ణ మాట్లాడుతూ రంప చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలకు 73 మంది రూట్ అధికారులు, 59 మంది సెక్టార్ అధికారులకు ఈవీఎంలు, వివి ప్యాడ్‌లపై శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 399 పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు, వివి ప్యాడ్లు ఎక్కడైనా మొరా యించిన ఎడల సంబంధిత పోలింగ్ కేంద్రాల అధికారులు మీదృష్టికి తీసుకు వచ్చిన వెంటనే రిటర్నింగ్ అధికారి వారికి తెలియజేయాలని ఆయన అన్నారు, అందరు సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు ఈవీఎంలు అదేవిధంగా వివి ప్యాడ్‌లపై పూర్తి అవగాహన చేసుకుని మీ సెక్టార్‌కు సంబంధించిన అధికారులకు పోలింగ్ కేంద్రాల అధికారులకు అవగాహన కల్పించ వచ్చని అదేవిధంగా అందరు సెక్టార్ అధికా రులు ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం అన్ని విషయాలు పూర్తిస్థాయిలో అవ గాహన తీసుకొని రానున్న ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహించే విధంగా మనమందరం పనిచేయాలని ఆయన అన్నారు, ఈ శిక్షణకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్న ఎడల మా దృష్టికి తీసుకువచ్చిన యెడల రిటర్నింగ్ అధికారి వారి దృష్టికి వెంటనే తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు యన్ వివి సత్యనారాయణ, సుబ్బారావు, చైతన్య, శివ, స్వామి, విశ్వనాథం, శ్రీధర్, ఆర్ ఐ విగ్నేష్, సీనియర్ అసిస్టెంట్ టి.లక్ష్మణ్ 11 మండలాలకు సంబంధించిన సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శంబర గ్రామంలో పంచాయతీలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానము చదురుగుడి మండపము నందు తే 9-4-2024ది మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రముఖ పండితులు, తెలుగు భాషా ప్రవీణ్, పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ బంకుపల్లి లక్ష్మీనారాయణశర్మ గ్రేడ్ 1 తెలుగు పండితులు వారిచే శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం చెప్పబడును. కావున భక్తులు యావన్మంది విచ్చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ సంబర పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తరించవలసినదిగా కోరుచున్నాను. భక్తులందరూ వచ్చి తీర్థ ప్రసాదరావు స్వీకరించి పోలమా ఆశీస్సులు తీసుకొని అందరూ రావాలని కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలియజేశారు.

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శిగా నూనె రమేష్ నియామకం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : బి ఆర్ అంబేద్కర్ కోనసిమ జిల్లా అమలాపురంలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ శతాధిక ఉగాది కవి సమ్మేళనంలో అల్లూరి సీతారామరాజు మండల కేంద్రం రేకపల్లి ఎస్సీ కాలనీకి చెందిన స్థానిక యువ కవి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, రచయిత నూనె రమేష్ పాల్గొని 'ఆలోచన అవసరం' అనే కవిత వినిపించి సభికుల, నిర్వాహకుల మన్ననలతో అత్యున్నత సత్కారం పొందారు.సాహిత్య రంగంలో నూనె రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ డాక్టర్ కత్తిమాండ ప్రతాప్ నూనె రమేష్‌ను రాష్ట్ర కార్యవర్గంలోకి ఆహ్వానించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మారుమూల గ్రామం అయిన రేఖపల్లి గ్రామంలో పుట్టి అంచలంచలుగా సాహిత్యరంగంలో ఎదుగుతూ రాష్ట్ర స్థాయి పదవి చేపట్టిన యువ కవి నూనె రమేష్ ను స్థానిక నాయకులు గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు, రమేష్ మరెన్నో ఉన్నంత శిఖరాలను అందుకోవాలని ఆశించారు. నూనె రమేష్ తల్లి దండ్రులు నూనె అజరయ్య శాంతి దంపతులు తమకుమారుడు రాష్ట్ర స్థాయి లో సాహిత్య సేవా చేస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

హక్కుల కోసం ఏజెన్సీ మాదిగల ఉద్యమ పోరాటం

ఎన్నికలు బహిస్కరించే దిశగా సన్నాహాలు

విశాలాంధ్ర-రంపచోడవరం : ప్రతీ భారతీయ పౌరుడు ఎక్కడైనా స్వతంత్రం గా జీవించే హక్కు రాజ్యాంగం లో పొందుపరచిన అనేక అంశాలలో ఒకటి అయితే వందేళ్లకు పూర్వం నుండి ఏజెన్సీలో నివసిస్తున్న మాదిగలు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నప్పటికీ ప్రాథమిక హక్కులు అందని ద్రాక్ష గానే మిగిలిపోతున్నాయి. దేవీపట్నం మండలం మండలం లో ఉన్న ప్రతీ మాదిగ కుటుంబాన్ని ఐక్యం చేస్తూ మాదిగలకు హక్కులు కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నిడమర్తి చిన్నబాబు అధ్యక్షతన ఇందుకూరుపేట దళిత కాలనీలో సోమవారం సమావేశం జరిగింది. ముందుగా ఎస్సీ పేట నుంచి ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగలను కొండ మాదిగలుగా గుర్తించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్ హెచ్ ఆర్ పి ఫోరమ్ ఇంచార్జి తాతపూడి ప్రకాష్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లో నివసిస్తున్న మాదిగ కులస్థులు ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల లో ఓటు వెయ్యడానికే తప్ప. ఆయా గిరిజన ప్రాంతాలలో గిరిజనులతో పాటు తాము (మాదిగ) కూడా ఓటుతో ఆయా రాజకీయ పార్టీలకు అధికారాన్ని కట్టబెడితే ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత మాత్రం మీరు గిరిజనేతరులు గిరిజన చట్టాల వల్ల మీరు ఇలాగే ఉండాలి అంటూ అనేక సందర్భాలలో ప్రజా ప్రతినిధుల నుండి వస్తున్నటువంటి సమాధానం. అలాంటప్పుడు గిరిజనేతరులు అయిన రెడ్డి, కాపు కులస్థులు కొండ రెడ్డి, కొండ కాపు ఎలా అవుతున్నారు. తండ్రి ఇంటి పేరు ను తండ్రి కులాన్ని మాత్రమే వారసత్వంగా పరిగణ లోకి తీసుకోవాల్సిన చట్టాలు దానికి విరుద్ధంగా తల్లి ఇంటి పేరు తో తల్లి కులాన్ని వారసత్వం గా కుల ధ్రువీకరణ చేసుకుంటూ లబ్ధి పొందుతన్నారు. గిరిజన ప్రాంతం లో జీవించే మాదిగ కుటుంబాలకు ప్రభుత్వం అందించే గృహాలు, వారు వ్యవసాయం చేస్తున్న నేలకు పట్టా, విద్యా అర్హత కు అనుగుణంగా ప్రతీ నిరుద్యోగికి ఉద్యోగం వచ్చేలా మాదిగలను కొండ మాదిగలుగా గుర్తించి జాతికి స్పష్టమైన హామీ ఇచ్చే ఏ రాజకీయ పార్టీ కైనా మా మద్దతు ఉంటుందని అలా కానీ పక్షంలో ఏజెన్సీలో నివసిస్తున్న ప్రతీ మాదిగ ఎన్నికలను బహిష్కరించడం జరుగుతుంది అని అన్నారు. ఆ దిశగా రంపచోడవరం నియోజకవర్గం లో ఉన్న పదకొండు మండలాలలో ఉద్యమం తీవ్రతరం చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ మాదిగ కుటుంబం పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎంఆర్ పిఎస్ ఉపాధ్యక్షులు వేమగిరి అర్జున్, జిల్లా ప్రచార కమిటి కన్వీనర్ సవరపు సురేష్,గంగవరం మండలం ఇంచార్జ్ మాసురు పాము బానుమూర్తి, దేవీపట్నం మండలం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు పల్లపాటి నాగేశ్వరావు, మిట్టపల్లి శ్రీను, బాపిరాజు, రాజు, అనిల్ వెంకటేశులు, వీర్రాజు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం : గరుగుబిల్లి మండలం దళాలయివలస గ్రామంలోని సోమవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గరుగుబిల్లి వైద్యధికారి డాక్టర్ కె.కె సాగర్ వర్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి దీర్ఘకాలిక వ్యాధిలు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు, గ్రామం నుంచి వచ్చిన వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారికి అవసరం అయిన వైద్య పరీక్షలు చేసి వారికి కావలిసిన మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీలుకు హిమోగ్లోబిన్, బిపి, షుగర్, టెస్టులు చేసి రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్ ఇస్తూ హిమోగ్లోబిన్ పెరిగిన%శీ%త వరకు వారిని పర్యవేక్షణ చెయ్యాలని సిబ్బందికి సూచించారు. అవసరం అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ%కు తీసుకొని రావాలని సూచించారు. ఈ శిబిరంలో కంటికి సబంధించిన వారు అందుబాటులో ఉన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. అదే విధంగా ఎండలు తీవ్రతగా ఉన్నందున వీలైనంతవరకు ఇంటి నుండి బయటకు రాకూడదని సూచించారు. కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ స్నిగ్ధ, సూపర్ వైజర్లు చిన్నమ్మ, రవణమ్మ, ఉదయకుమారి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, శివ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఏఒబి నలుమూలల నుండి వేలాదిగా పోటెత్తిన భక్తులు

సందడిగా మారిన రాసకొండమ్మ అమ్మవారి ప్రాంగణం

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం బొయితిలి పంచాయతీలో ఆంధ్రా ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో కొలువై ఉన్న రాసకొండమ్మ అమ్మవారిని ప్రతి ఏటా కొత్త అమావాస్య రోజున భక్తులు దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మద్దిగరువు గ్రామస్థులు తమ ఇలావేల్పుగా శ్రీశ్రీశ్రీ రాసకొండమ్మ అమ్మవారిని కొలుస్తారు. మద్దిగరువు గ్రామానికి దూరంగా దట్టమైన అడవిలో కొండల మధ్య రాసకొండమ్మ అమ్మవారు వెలిసారని పూర్వీకులు చెబుతుంటారు. అమ్మవారు వెలసిన ప్రాంతం దట్టమైన అడవి కావడంతో ఏడాదికి ఒక్కసారి ఉగాది సందర్భంగా కొత్త అమావాస్య రోజున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. మిగిలిన రోజుల్లో పోతులగరువులో నిర్మించిన రాసకొండమ్మ అమ్మవారిని పూజిస్తారు. ఉగాది సందర్భంగా రెండు రోజులు రాసకొండమ్మ అమ్మవారి జాతర అతివైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆంధ్రా ఒడిస్సా ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు నిర్వాహకులు. ఉత్సవాల రెండు రోజులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక: సోమవారం ఎటపాక మండలం గన్నవరం ఆరోగ్య ఉప కేంద్రంలో లక్ష్మి పురం పి హెచ్ సి వైద్యులు డా. గౌతమి అధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన పై నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా పై వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ వ్యాధి వారసత్వంగా వస్తుందని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అంతే కాకుండా వ్యాధి చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పీ రూప చంద్రిక, ఆశ వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగువారి సంవత్సరాది 'ఉగాది' వేడుకలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి అన్నారు. క్రోదినామా ఉగాధిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాఅలో ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు ఆధ్వర్యంలో సోమవారం ఉగాది వేడుకలను అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఉగాది పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది అని, హిందూ సమాజానికి ఉగాది నుంచే నూతన సంవత్సరం ప్రారంభం అవుతుందని, ఇది తెలుగు వారికి తొలి పర్వదినం అన్నారు. విద్యార్థులందరి మధ్య ఈ వేడుకను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస పాత్రుడు సహా కళాశాల అధ్యాపకులు ఉగాది పర్వదిన ప్రాసస్యాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కెజియా, కే లీలా పావని, జగదీష్ బాబు, జగత్ రాయ్, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - కొమరాడ : గత కొద్ది రోజులు ఉండి ఆరోగ్యం బాగోపోవడంవల్ల సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు బొబ్బిలి శివ మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు ఇతను సొంత గ్రామం గంగిరేగువలస పంచాయతీ సోమనాయుడు వలస గ్రామానికి చెందిన వ్యక్తిని తోటి ఉపాధ్యాయులు తెలిపారు వివరాలు ప్రకారం భార్య ఒక పాప ఉన్నారని ఇతను ప్రస్తుతం సరుడు గూడ గ్రామంలో ఉన్నంత పాతశాలలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మృతిపట్ల మండల విద్యాశాఖ అధికారి జె నారాయణస్వామి ఉపాధ్యాయ సంఘాలు సంతాపం తెలియజేశారు స్థానిక సర్పంచ్ కోడి తిరపతిరావు గ్రామస్తులు నివాళులర్పించారు అనంతరం స్వగ్రామంలో అంతిక్రియ నిర్వహించారు.

గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలం లోని కొండ మొదలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ పీ ఝాన్సీ రాణి వైద్య అధికారులు జి శిరీష, సి.హెచ్ నాగార్జున ఆధ్వర్యంలో గర్భిణీలకు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు సోమవారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన ఆరోగ్య కేంద్రంలో నిర్వహించు పిఎంఎస్ఎంఏ (ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్) కార్యక్రమమునకు గర్భిణీలు క్రమం తప్పకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కెళ్ళి రక్త పరీక్షలు యూరిన్ టెస్ట్ హిమోగ్లోబిన్ హెచ్ బి ఎస్ బ్లడ్ గ్రూపింగ్ బీపీ షుగరు వెయిట్ మొదలగు పరీక్షలు వైద్యాధికారి సమక్షంలో చేయించుకోవాలని గర్భిణీలను సంరక్షించు బాధ్యత పూర్తిగా ఆశా వర్కర్లపై ఉందని క్రమబద్ధంగా టైం ప్రకారం చంటి పిల్లలకు వ్యాక్సినేషన్ వేయించడంలోనూ ఆరోగ్య కేంద్రంలకు తీసుకెళ్లడంలో ముఖ్యపాత్ర వహించాలని నూటికి నూరు శాతం ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చూడాలని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా సికిల్ సెల్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించవలనని వడదెబ్బ కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ ఆరోగ్య సిబ్బంది దగ్గర నిత్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ప్రజలకు ఉండేలా ఏర్పాటు చేయవలెనని ఆరోగ్య కార్యక్రమంల పై ప్రజలకు అవగాహన కొరకు ప్రతి గ్రామంలో కళాకారులచే కళాజాత కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన హామీలు గాలికి వదిలేసిన వైసీపీ

తెదేపా తొలి సంతకం మెగా డియస్సీపైనే వీరేష్ చంద్ర దేవ్

విశాలాంధ్ర-కురుపాం : గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రధాన హామీ లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాలికి వదిలేసిందని ఫలితంగా రాష్ట్రంలో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. సోమవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి, నాయకులు కార్యకర్తలు తో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువత నిరుద్యోగులు కోసం తెలుగు దేశం పార్టీ పరిపాలన లో తొలి సంతకం మెగా డియస్సీపైనే జరుగుతుందని అన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, సంపూర్ణ మద్యపాన నిషేధం , యువత కి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు తో సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర అభివృద్ధి వదిలివేశారని అన్నారు.రాష్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం మూడు పార్టీలు కలిసి 2024ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలన్నిటికీ ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం అందించే నిధులేననీ. భవనాలు నిర్మాణం, గ్రామీణాభివృద్ధి, రహదారులు ,రేషన్ సరుకులు అందించిన నిధులన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవేన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, జనసేన, భాజపా మూడు పార్టీలు కలిసినప్పటి నుంచే వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన హామీలన్నింటిని నేరవేరుస్తామని తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కండ్లకు మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు నడుకూరు ధూళి కేశవరావు, ఐదు మండలాల కన్వీనర్లు, శేఖర్ పాత్రుడు, పాడి సుదర్శన్, అక్కేన మధుసూదనరావు, మర్రాపు పురుషోత్తం , పొన్నూరు వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోండి

అన్నవరం వారపు సంతలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించిన తహాసిల్దార్ రామకృష్ణ



విశాలాంధ్ర-చింతపల్లి : 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ టి రామకృష్ణ అన్నారు. సోమవారం అన్నవరం వారపు సంతలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కీలకమని, ఓటు హక్కుతోనే ప్రజా స్వామ్యం రూపుదిద్దుకుంటుందని అన్నారు. మారుమూల గిరి గ్రామాల అభివృద్ధికి ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తు చేశారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు, వృద్ధులకు గ్రామాలలో ఓటు హక్కు అవగాహనపై ప్రత్యేక అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి యు.ఎస్.వి శ్రీనివాసరావు, రెవెన్యూ శాఖ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పంచాంగం ఆవిష్కరణ

ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగు సంవత్సరాది ఉగాది ని పురస్కరించుకొని హిందూ ధర్మ పంచాంగ పుస్తకాన్ని స్థానిక టీవీ 5 పాత్రికేయుడు నిమ్మగంటి సత్తిబాబు ఆధ్వర్యంలో స్థానిక ఏ ఎస్ పీ ప్రతాప్ శివ కిషోర్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. సోమవారం స్థానిక పాత్రికేయులు ఏఎస్పీ కార్యాలయంలో హిందూ ధర్మం పంచాంగ పుస్తకాన్ని ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజా సమస్యలను వెలికితీయడంలోనే గాక ఇటువంటి పంచాంగ పుస్తకాలను తమ చేత ఆవిష్కరింప చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలతో పాటు ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి ఎన్నో కార్యక్రమాలను చేస్తుండడం అభినందనీయం అన్నారు. హిందూ ధర్మ పంచాంగాన్ని తన చేత ఆవిష్కరింపజేసిన టీవీ5 ఛానల్ యాజమాన్యానికి, స్థానిక పాత్రికేయులకు ముందుగా క్రోదినామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేహౌండ్స్ కమాండెంట్, స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

ఏపీ ప్రజలకు చంద్రబాబు ఒక విజన్

అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలండర్ విడుదల చేస్తాం
మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ఒక విజన్ వంటి వారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసు. అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడానికి టీడీపీ కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తాము. యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాము. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తాను. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్లో పెంచిన పింఛన్లను అందజేస్తాము. పింఛన్ల విషయంలో వైఎస్సార్‌సీపీ శవ రాజకీయాలు చేసింది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడు. తెలుగుదేశం పార్టీ ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేసింది. తెలుగుదేశం పార్టీ తీసుకన్న నిర్ణయంతోనే ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు అవకాశం కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తాము. మైనార్టీలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్ కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయాయి. గురజాలలో మైనర్ ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై సరైన చర్యలు లేవు. నిందితుడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావుకు చెందిన వారని, అతనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మైనారిటీలకు 4% రిజర్వేషన్ల అమలుకు తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తుంది. 2014-2019 మధ్యకాలంలో టీడీపీ సుప్రీంకోర్టులో కూడా దీని కోసం పోరాడింది. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయి. గత ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తాము. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్ను నిషేధిస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధిస్తాం. జగన్ మోహన్ రెడ్డి చీప్ లిక్కర్ వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోయి ఆసుపత్రి పాలవుతున్నారు.